మారుతీనగర్ : కుంటను పరిశీలిస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత

నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 15 : గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. సోమవారం పట్టణంలో నిర్వహిస్తుండడంతో పోలీసులు, మున్సిపల్ అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేయిస్తున్నారు. దీనిలో భాగంగా శోభాయాత్ర ప్రారంభం నుంచి మండపాల నిర్వాహకులతో పాటు భక్తులు ఆనందంతో పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఏర్పాట్లు చేయనున్నారు. సుమారు 85 మంది మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు ఐదుగురు గజఈతగాళ్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత వివరించారు. వాగుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేసేప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఏర్పాట్లను కమిషనర్ పరిశీలన..

కోరుట్ల: పట్టణంలోని పూల్ వాగు సమీపంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదివారం పరిశీలించారు. మంగళవారం పట్టణంలో నిర్వహించే గణేశ్ నిమజ్జన వేడుకల్లో భాగంగా వాగు సమీపంలో ఎలాంటి ప్రమాదాలు, అపశ్రుతులు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.

జోగన్‌పల్లిలో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

ఘనంగా ఎకామని పండుగ

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 15 : మండలంలోని జోగన్‌పల్లిలో ఎకామని పండుగను హనుమాన్ ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భక్తి శ్రద్ధలతో శ్రావణమాస ప్రారంభం నుంచి బాద్రపద శుక్ల ఏకాదశి వరకు 41 రోజులు భజనలు, సంకీర్తనలు నిర్వహించి, ఏకాదశి రోజున అఖండ భజన చేపట్టి చిన్నారులతో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో కోలాటాలు వేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.


చికిత్స అందిస్తున్న వైద్యులు, పాల్గొన్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

కథలాపూర్, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలో జ్వరాలు విజృంభిస్తున్నందున లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఫిజీషియన్, కీళ్ల, ఎముకల వైద్యులు ప్రజలకు చికిత్సలందించారు. 300 మందికి పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు సంజీవ్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పరమేశ్వర్, శేఖర్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జగిత్యాల : ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్జి నారాయణ దంపతులు

మారుతీనగర్ : మండపంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి దంపతులు, కమిటీ సభ్యులు

కథలాపూర్ : కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

గణనాథుడికి ప్రత్యేక పూజలు..అన్నదానాలు

కోరుట్ల, సెప్టెంబర్ 15: పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాతృ సేవా సంస్కృతి, బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఆదివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. అర్చకులు పాలెపు రామశర్మ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో..

జగిత్యాల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మైసమ్మగడ్డ వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా అడిషనల్ జడ్జి ఎస్ నారాయణ దంపతులు పాల్గొని మొక్కులు చెల్లించుకునారు. విద్యానగర్ మైసమ్మగడ్డలో 'ద స్ట్రీట్ బాయిస్ యూత్' ఆధ్వర్యంలో నెల కొల్పిన లంబోధరుడికి భక్తులు దీపారాధన చేశారు. యూత్ సభ్యులు కిట్టూ రెడ్డి, సురేందర్ రెడ్డి, సమీర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, అజయ్, వంశీ, కొమురవెల్లి మణి రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలని కోరుతూ రాష్ట్రం, జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వినాయకుడిని వేడుకున్నారు. దేవిశ్రీ గార్డెన్లో వినాయకుడికి నిర్వాహకులు పెండెం గంగారాం, పెండెం మహేందర్, ప్రవీణ్, రమేశ్, జలెందర్ ప్రత్యేక పూజలు చేయగా, మహిళలు కుంకుమార్చనలు చేశారు. బట్టివాడ, బైపాస్ రోడ్, కృష్ణానగర్, వాణి నగర్ తదితర వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. తాండ్ర సురేందర్, రాజేశ్వర్ రావు, సత్యం, ప్రభాకర్ రెడ్డి, చిట్ల అంజన్న, కిషన్, బానుప్రకాశ్, రాజశేఖర్, శ్రీనివాస్, పూర్ణచందర్, తిరుపతి, వేణు, అశోక్, చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

మారుతీనగర్‌లో..

మారుతీనగర్: పట్టణంలోని కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో నవరాత్రోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. రాంనగర్, బంటుపేట, కళానగర్, చైతన్యనగర్, బాలకిషన్ నగర్, హనుమాన్‌నగర్, ఇందిరానగర్, ఆరపేట, వెంకట్రావుపేట కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాలను యూత్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బాల కిషన్‌నగర్‌లోని వినాయక మండపం వద్ద సామూహిక హోమాలు నిర్వహించారు. వైఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు చేయగా, వారిని కమిటీ సభ్యులు సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, గీత కార్మిక సంఘ అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, వైఎస్ఏ పూదరి శ్యామ్, సుఖేందర్‌గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్, లవ కుమార్, రమేశ్, ప్రవీణ్, ప్రసాద్, రవి, శ్రీకర్‌గౌడ్, మహేశ్, తులసీదాస్, శ్రీకాంత్, సురేశ్, దేవేందర్, చిన్న య్య, హరిబాబు, నవీన్, కృష్ణ, ఆర్యవైశ్య, యూత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోరుమల్ల యువసేన యూత్ ఆధ్వర్యంలో

మేడిపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామం యువసేన యూత్ సభ్యులు జగిత్యాల పట్టణంలోని భగినీ నివేధిత సేవా సమితి అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో యువసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల : ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్లకు మొక్కను అందజేస్తున్న మండప నిర్వాహకులు

కథలాపూర్‌లో..

కథలాపూర్ : మండలకేంద్రంలోని భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కుంకుమ పూజ, అన్నదానం చేశారు. చింతకుంటలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని నిమజ్జనం చేశారు. నిర్వాహకులను గ్రామస్తులు, స్వామిజీ అభినందించారు.

మెట్‌పల్లి రూరల్‌లో..

మెట్‌పల్లి రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వెల్లుల్ల ఆదర్శ యూత్ వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. చౌలమద్ది, జగ్గసాగర్, బండలింగాపూర్ గ్రామాల్లోని పలు వినాయక మండపాల వద్ద అన్నదానం చేశారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ వినాయక మండలాల్లో నిర్వాహకులు, భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం చేశారు. ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మేడిపల్లి, భీమారం మండలాల్లో ..

మేడిపల్లి: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. లింగంపేట గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని టీపీసీసీ గల్ఫ్ విభాగ అధ్యక్షుడు, కాంగ్రెస్ భీమారం మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ పుప్పాల కొమురయ్య, నాయకులు మిట్టపెల్లి రాజరెడ్డి, ఎర్రాల రాజేశ్, గడ్డం జలెందర్ రెడ్డి, మాదం వినోద్, ఎనుగంటి హరీశ్, ఎల్లాల గంగారెడ్డి, ఎల్లాల రాఘవరెడ్డి, యూత్ సభ్యులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

పెగడపల్లి: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువలా కొనసాగుతున్నాయి. మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణపతి మండపాల్లో 9వ రోజు ప్రత్యేక పూజలు, 108 రకాల నవైద్యాలతో అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. అన్నదానం చేశారు. నిమజ్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రవికిరణ్ సూచించారు.

మల్లాపూర్‌లో..

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్‌లో పద్మశాలీ యువసేన ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, యువటైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కుంకుమపూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్ : పట్టణంలో పాటు పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద మండప నిర్వాహకులు ఆదివారం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని భూపతిపూర్‌లో విజేత స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో వెదురు బొంగులతో తయారుచేసిన వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం వెదురు బొంగులతో వినాయకుని తయారుచేసిన ఉరే నర్సయ్యను యూత్ సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

మేడిపల్లి: పోరుమల్ల యువసేన యూత్ సభ్యుల ఆధ్వర్యంలో..

మల్లాపూర్: అన్నదానం చేస్తున్న భక్తులు

పెగడపల్లి : మండపం వద్ద అన్నదానం చేస్తున్న మండప నిర్వాహకులు

ఘనంగా ఇంజినీరింగ్ డే

కోరుట్ల : కేక్ కట్ చేస్తున్న ఇంజినీర్లు

మారుతీనగర్/కోరుట్ల/కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 15 : మండలంలోని అయిలాపూర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ డే ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు లయన్స్‌క్లబ్ సభ్యులు పలువురు ఇంజినీర్లను శాలువాలతో సన్మానించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నగునూరి గంగాధర్‌గౌడ్, కార్యదర్శి రాజనర్సయ్యగౌడ్, కోశాధికారి అశోక్‌కుమార్, లయన్స్‌సభ్యులు రాజలింగంగౌడ్, చంద్రప్రకాశ్, సంతోష్, రమేశ్, విశాల్, కిరణ్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో ఇంజినీరింగ్ ఆసోసియేషన్ సభ్యులు ఇంజినీర్స్ డే నిర్వహించారు. భారతరత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంజినీర్లు సంజీ వ్, రాజవర్ధన్, సాయికిరణ్, నరేశ్ పాల్గొన్నారు. మారుతీనగర్ పట్టణంలోని ఇంజినీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శశి విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు సందర్భంగా ఇంజినీరింగ్ డే నిర్వహిస్తున్నామన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గౌతమ్, అసోసియేషన్ సభ్యులు శ్యాం, సంకీర్త, వంశీ, శివచరణ్, సాయికిరణ్, రవీందర్ ఉన్నారు.

కోరుట్ల రూరల్ : ఇంజినీర్లను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వారోత్సవాలు విజయవంతం చేయాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

కోరుట్ల, సెప్టెంబర్ 15 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారోత్సవాల నిర్వహణ కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 వరకు నిర్వహించే 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా జిల్లా, మండల, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సీపీఐ కార్యాలయాల్లో ఎర్రజెండాలు ఆవిష్కరించి, అమరుల త్యాగాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఎన్నం రాధ, మహమ్మద్ మౌలానా, ఉస్మాన్, రామిల్ల రాంబాబు వెన్న సురేశ్, భూం రెడ్డి, హనుమంతు, రాజన్న, రమేశ్, శ్రీహరి, ముక్రం పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న బాధితులు

జిల్లా కార్యవర్గం ఏర్పాటు..

కొడిమ్యాల, సెప్టెంబర్ 15 : మండల కేంద్రంలో ఆదివారం సహారలో డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితులు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహార బాధితుల కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా బైండ్ల నారాయణ, ఉపాధ్యక్షుడిగా సిరిసిల్ల సురేశ్, ప్రధాన కార్యదర్శిగా వీరబత్తిని రాజేశ్వరి ఏన్నుకున్నారు. దాదాపు 112 మంది బాధితులు పాల్గొనగా, రాష్ట్ర అధ్యక్షుడు పూజిత, ప్రధాన కార్యదర్శి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో షార్ట్ ఫిల్మ్ సందడి

జగిత్యాల, సెప్టెంబర్ 15 : వైరల్ జ్వరాలు ప్రబులుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వాటి నివారణ, జాగ్రత్తలపై అవగాహన కోసం రాజారాం మోహన్ రెడ్డి స్వీయ దర్శకత్వంలో జగిత్యాలలో నిర్మిస్తున్న షార్ట్ ఫిలింకు కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఆదివారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. కళాకారులు ప్రజలను చైతన్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని కళాశ్రీ రాజు కొనియాడారు. దీనిలో నటి నటులు జగదీశ్, గెటప్ శ్రీనివాసాచారి, స్రవంతి, సునీత, రవళి, భూమన్న, వొల్లాల ప్రదీప్ పాల్గొన్నారు.

షార్ట్‌ఫిల్మ్‌లో నటీనటులు

రాజ్యాధికారం ద్వారానే యాదవుల అభివృద్ధి

రాయికల్, సెప్టెంబర్ 15 : రాయికల్ మండల యాదవ సంఘం సమావేశం ఆదివారం మండల క్లబ్ ఆవరణలో మండలాధ్యక్షుడు వాసరి రవి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసరి రవి యాదవ్, లాల్ చావ్లా రాజేశ్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవుల సమస్యలు పరిష్కారమై అభివృద్ధి చెందుతారన్నారు. యాదవులు విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని, తద్వారా సంఘ అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటును అందించాలని వారు కోరారు. రాయికల్ మండలం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది మాదం మల్లేశ్ యాదవ్ న్యాయవాద వృత్తి పట్టా సాధించి, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడుతూ రాయికల్ మండల యాదవ సంఘం పక్షాన ఘనంగా శాలువాతో సన్మానించారు. యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత, భాగవత గంధ్రాలను బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం గౌరవాధ్యక్షుడు రెబ్బాస్ మల్లయ్య యాదవ్, మండల నాయకులు ఆసరి మల్లేశ్ యాదవ్, బీనవేని కొమురయ్య యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, నూకల గంగాధర్ యాదవ్, కాశవేని రాజేశ్ యాదవ్, మాదం రాజుయాదవ్, అమ్ముల రాజేశ్ యాదవ్, దానవేని మల్లయ్య యాదవ్, ఎల్లంల శ్రీనివాస్ యాదవ్, మధు యాదవ్, తిరుపతి యాదవ్, పంచతి రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మేడిపల్లి, సెప్టెంబర్ 15 : భీమారం మండలం వెంకట్రావుపేటకు చెందిన కొత్త పెల్లి శివప్రసాద్‌కు రూ. 9 వేలు సీఎం రిలీఫ్ పండ్ చెక్కు మంజూరైంది. కాగా, ఆదివారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి అరుణ్, నాయకులు మహేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

భజనలతో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఫ్రీడం యూత్ సభ్యులు

సంప్రదాయబద్ధంగా వినాయక నిమజ్జనం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 15 : మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఫ్రీడం యూత్, పద్మశాలీ మార్కండేయ యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయమక నిమజ్జన వేడుకలను శనివారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఫ్రీడమ్ యూత్ సభ్యులు కుటుంబ సమేతంగా సంప్రదాయ వస్త్రధారణ చేసి, మంగళహారతులు, భజనలతో శోభాయాత్ర నిర్వహించారు. అలాగే పద్మశాలీ మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలు కోలాటం చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక పెద్దచెరువులో వినాయక నిమజ్జనం చేశారు.

గణపతి మండపాల్లో పోషణ అభియాన్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

పెగడపల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని గణపతి మండపాల్లో ఆదివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ అభియాన్‌పై మహిళలు, చిన్నారులకు పోషణ్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో అన్ని రకాల పోషకాలను తీసుకోవడంతో సంపూర్ణ అరోగ్యవంతులుగా ఉంటారని, మఖ్యంగా గర్భిణులు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుబద్ర ఉన్నారు.

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం

కోరుట్ల, సెప్టెంబర్ 15: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీ పెన్షనర్స్ ఆసోసియోషన్ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యతో కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిదుల పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, సైఫొద్దీన్, లక్ష్మీనారాయణ, చిలుక గంగారాం, రాజయ్య, సాబిద్ అలీ, శ్రీరాములు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

సారంగాపూర్, సెప్టెంబర్15: మండలంలోని రేచపల్లికి చెందిన మహేందర్‌పై అదే గ్రామానికి చెందిన మహేశ్ పాత గొడవలను దృష్టిలో ఉంచుకొని బీర్‌సీసాతో తలపై దాడి చేశాడు. దీంతో బాధితుడి ఆదివారం ఫిర్యాదు చేయగా, మహేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

కోరుట్లలో రెనే దవాఖాన ప్రారంభం

కోరుట్ల, సెప్టెంబర్ 15 : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెనే ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ సెంటర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక హంగులతో గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరెట్ వైద్యాన్ని అందించేందుకు దవాఖానను నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌ను, ఎమ్మెల్యేలను దవాఖాన నిర్వాహకులు వై అనూప్‌రావు, బంగారు స్వామి జ్ఞాపికలను అందించి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ అధ్యక్షురాళ్లు అన్నం లావణ్య, అడువాల జ్యోతి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడీ నర్సింగరావు, వైద్యులు అనూప్‌రావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

దవాఖానను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, డాక్టర్ సంజయ్‌కుమార్

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 15 : మండలంలోని రేచపల్లికి చెందిన తాజామాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి తండ్రి రాజ మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.